క్లుప్తంగా

టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

రాజంపేట టౌన్ : రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న న్యాక్ కేంద్రంలో ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులకు రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో టైలరింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సహాయ సంచాలకులు ఎం.రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తరగతి ఆపై విద్య అభ్యసించి 18 సంవత్సరాలు పైబడి 40 సంవత్సరాల వయస్సు ఉన్న అభ్యర్థులు ఉచిత శిక్షణ పొందేందుకు అర్హులన్నారు. శిక్షణ పొందేందుకు అర్హులై ఆసక్తి కలిగిన వారు ఈనెల 14వ తేదీలోపు న్యాక్ కార్యాలయ పనిదినాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణా కాలంలో అభ్యర్థులకు మధ్యాహ్నం ఉచిత భోజన సౌకర్యం ఉంటుందని చెప్పారు. వివరాలకు 79897 33065ను సంప్రదించాలన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యున్నతికి కృషి


షేక్ షావలీ

నందలూరు : వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులుగా టంగుటూరు గ్రామానికి చెందని షేక్ షావలీ నియమితులయ్యారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండంలో వైఎస్సార్‌సీపీ అభ్యున్నతికి కృషి చేస్తానని, కార్మికులకు అండగా ఉంటానన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డికి, రాజ్యసభ సభ్యులు (ఎంపీ) మేడా రఘునాథ్‌రెడ్డికి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ


మహమ్మద్ రఫీ, ఎస్‌ఐ, సిద్దవటం

సిద్దవటం : మండల ఎస్ఐగా మహమ్మద్ రఫీ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్‌పై ప్రత్యేకంగా నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. చోరీల నియంత్రణకు, మట్కా జూదం, కోడిపందాలు తదితర వాటిపై ఉక్కుపాదం మోపుతామన్నారు. గ్రామాల్లో గొడవలకు దిగిన, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

మాధవరం-1లో పారిశుధ్య పనులు

సిద్దవటం : మండలంలోని మాధవరం-1 గ్రామంలో శుక్రవారం పారిశుధ్య పనులు చేపట్టామని స్థానిక సర్పంచ్ జానకిరామయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపుల డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను, మురుగు నీటిని తొలగించి పారిశుధ్య పనులను హరిత రాయభారులతో చేయిస్తున్నామని తెలియజేశారు.

పాఠశాలలో శుభదిన్ భోజన్

పుల్లంపేట : మండలంలోని దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయుడు రమణ, ఆయన సతీమణి తమ 13వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుభదిన్ భోజన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు మాట్లాడుతూ గ్రామస్తులు, తల్లిదండ్రులు తమ ఇంటిలో ఏదైనా శుభకార్యం ఉంటే ఇతరులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. మన సంతోషాన్ని ఇతరులతో పంచుకోవడమే అసలైన శుభదిన్ అన్ని అన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించండి


ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుంటున్న సర్పంచ్ జయచంద్ర

సుండుపల్లె : మండల పరిధిలోని చిన్నగొల్లపల్లె గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆ గ్రామ సర్పంచ్ రామాజయచంద్ర శుక్రవారం పరిశీలించి కూలీలతో మాట్లాడారు. నాలుగు నెలలుగా వేతనాలు అందలేదని వారి బాధను సర్పంచ్‌కు తెలియజేశారు. గ్రామీణ ప్రజలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఎంతో దోహదపడుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని నీరుగారుస్తున్నారని వెంటనే ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలని సర్పంచ్ జయచంద్ర డిమాండ్ చేశారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ర్యాలీలకు అనుమతి ఉండాలి

పుల్లంపేట/రైల్వేకోడూరు అర్బన్ : నిరసనలు, సభలు, కార్యక్రమాలు చేయాలంటే అనుమతులు తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐలు మోహన్ కుమార్ గౌడ్, నవీన్ బాబులు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మండలాల పోలీసు స్టేషన్‌లలో వారు ముస్లిం నాయకులతో సమావేశమయ్యారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లుపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని, దీనిని నమ్మి ఎవరూ నిరసనలకు పాల్పడరాదన్నారు. నిరసనలు చేయాలంటే తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలలో తప్పుడు సంకేతాలు పంపినవారిపై చర్యలు తప్పవని వారు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ కమిటీ అధ్యక్షుల నియామకం

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాకు చెందిన పలు మండలాలకు అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

నందలూరు మండల
అనుబంధ విభాగాల అధ్యక్షులు

యూత్ వింగ్ ఎ.మధుయాదవ్, మహిళా విభాగం పి.మాధవి, రైతు విభాగం ఎం.విజేయుడు, బీసీ సెల్ సి.వెంకటేశ్వరయ్య, ఎస్సీ సెల్ ఎం.సుధాకర్, ఎస్టీ సెల్ చలపతి, మైనార్టీ సెల్ ఎస్.మహబూబ్‌బాషా, క్రిస్టియన్ మైనార్టీ సెల్ డి.భాస్కర్, విద్యార్థి విభాగం పి.గ్రీష్మంత్‌రెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం ఎం.సుధాకర్, ఆర్టీఐ విభాగం పి.నాగసుబ్బయ్య, వలంటీర్స్ విభాగం జి.సుబ్బారెడ్డి, చేనేత విభాగం పి.శంకర, వాణిజ్య విభాగం ఎస్.సుభాన్, వైఎస్సార్ టీయూసీ ఎం.జోసెఫ్‌రాజ్, అంగన్వాడీ విభాగం ఎం.వాణిశ్రీ, సాంస్కృతిక విభాగం ఇ.రెడ్డెయ్య, సోషల్ మీడియా విభాగం సయ్యద్ ఇందాల్, దివ్యాంగుల విభాగం కె.నరసింహారెడ్డి, ప్రచార విభాగం అధ్యక్షుడిగా రామకృష్ణలను నియమించారు.

రాజంపేట మండలం

యూత్ వింగ్ రాఘవరెడ్డి, మహిళా విభాగం శంకరమ్మ, రైతు విభాగం వేణుగోపాల్‌రెడ్డి, బీసీ సెల్ ఎస్.శివయ్య, ఎస్సీ సెల్ రెడ్డెయ్య, ఎస్టీ సెల్ సుధ, మైనార్టీ సెల్ రహమతుల్లా, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రమణయ్య, విద్యార్థి విభాగం శివకుమార్‌రాజు, పంచాయతీ రాజ్ విభాగం జి.కల్యాణ్‌కుమార్‌రెడ్డి, ఆర్టీఐ విభాగం పి.వేణు, వలంటీర్స్ విభాగం శివయాదవ్, చేనేత విభాగం వెంకటరమణ, వాణిజ్య విభాగం మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌టీయూసీ రవికుమార్, అంగన్వాడీ విభాగం ఎం.రాజమ్మ, సాంస్కృతిక విభాగం హరి, సోషల్ మీడియా విభాగం సాయి, దివ్యాంగుల విభాగం కె.నరసయ్య, ప్రచార విభాగం అధ్యక్షుడిగా ఉదయభాస్కర్‌రాజులను నియమితులయ్యారు.

రాజంపేట మున్సిపల్ పరిధి

యూత్ వింగ్ నరసింహారెడ్డి, మహిళా విభాగం సుజాత, రైతు విభాగం జి.బాలకృష్ణ, బీసీ సెల్ డి.రవి, ఎస్సీ సెల్ పెంచలయ్య, ఎస్టీ సెల్ పి.వెంకటేశు, మైనార్టీ సెల్ మసూద్‌ఖాన్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ చంద్రమోహన్, విద్యార్థి విభాగం బాలిరెడ్డి, ఆర్టీఐ విభాగం కె.ఉదయభాస్కర్‌రెడ్డి, వలంటీర్స్ విభాగం పులి శ్రీను, చేనేత విభాగం కె.సుబ్రమణ్యం, వాణిజ్య విభాగం రమేష్, వైఎస్సార్‌టీయూసీ శ్రీను, సాంస్కృతిక విభాగం రామచంద్రారెడ్డి, సోషల్ మీడియా విభాగం పెంచల్‌రెడ్డి, దివ్యాంగుల విభాగం సలీం, ప్రచారం విభాగం అధ్యక్షుడిగా పోలి విశ్వలను నియమించారు.

సిద్దవటం మండలం

యూత్ వింగ్ ఎ.చైతన్య, మహిళా విభాగం విజయమ్మ, రైతు విభాగం వై.రామిరెడ్డి, బీసీ సెల్ యల్లయ్యయాదవ్, ఎస్సీ సెల్ వి.పుల్లయ్య, ఎస్టీ సెల్ నాగరాజు, మైనార్టీ సెల్ సయ్యద్ ఇనాయతుల్లా, క్రిస్టియన్ మైనార్టీ సెల్ వేల్పుల రాజా, విద్యార్థి విభాగం ఎస్.రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం జానకిరామయ్య, ఆర్టీఐ విభాగం జె.వెంకట సుబ్బారెడ్డి, వలంటీర్స్ విభాగం కె.ప్రదీప్‌కుమార్, చేనేత విభాగం ఎస్.వెంకట్, వాణిజ్య విభాగం ఎం.బాలాజీ, వైఎస్సార్‌టీయూసీ ఆర్.ఓబుల్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం నాగరాజశర్మ, సోషల్ మీడియా విభాగం కె.సుబ్బారెడ్డి, దివ్యాంగుల విభాగం వై.సుబ్బారెడ్డి, ప్రచారం విభాగం అధ్యక్షుడిగా ప్రేమకుమార్‌లను నియమించారు.

టి.సుండుపల్లె మండల
అనుబంధ విభాగాల అధ్యక్షులు

యూత్ వింగ్ సి.బాబు రాజేంద్రప్రసాద్‌రెడ్డి, మహిళా విభాగం కె.రెడ్డెమ్మ, రైతు విభాగం సుబ్బరామరాజు, బీసీ సెల్ రమణ, ఎస్సీ సెల్ సి.ఓబులేశు, ఎస్టీ సెల్ ఎం.చంద్రానాయక్, మైనార్టీ సెల్ మజహర్‌బాషా, క్రిస్టియన్ మైనార్టీ సెల్ సాల్మన్, విద్యార్థి విభాగం బాబ్జి రాయవరం, పంచాయతీ రాజ్ విభాగం ఎ.శ్రీను, ఆర్టీఐ విభాగం బి.నాగరాజ, వలంటీర్స్ విభాగం పవన్, చేనేత విభాగం గాలి నగేష్, వాణిజ్య విభాగం ఆర్.రమణారెడ్డి, వైఎస్సార్‌టీయూసీ బి.సంజీవరెడ్డి, అంగన్వాడీ విభాగం, బి.పద్మావతి, సాంస్కృతిక విభాగం అభిషేక్‌శర్మ, సోషల్ మీడియా విభాగం సాల్మన్, దివ్యాంగుల విభాగం ఎస్.ఖలీల్, ప్రచారం విభాగం అధ్యక్షుడిగా జి.సురేష్ ఆచారిలను నియమించారు.

వీరబల్లి మండలం

యూత్ వింగ్ షాహీర్‌బాషా, మహిళా విభాగం బి.విజయమ్మ, రైతు విభాగం కె.శ్రీరాములురెడ్డి, బీసీ సెల్ బి.నరసింహులు, ఎస్సీ సెల్ ఎస్.రాము, ఎస్టీ సెల్ ఎస్.మనోజ్, మైనార్టీ సెల్ ఎస్.అన్వర్‌బాషా, క్రిస్టియన్ మైనార్టీ సెల్ పి.ఏసుపాదం, విద్యార్థి విభాగం జి.చక్రధర్‌నాయుడు, పంచాయతీ రాజ్ విభాగం పి.భాస్కర్‌రెడ్డి, ఆర్టీఐ విభాగం ఎస్.రవీంద్ర, వలంటీర్స్ విభాగం కె.సాయికుమార్‌రాజు, చేనేత విభాగం ఎం.మదన్‌మోహన్, వాణిజ్య విభాగం ఎస్.వెంకటరాజు, వైఎస్సార్‌టీయూసీ వై.తారకేశ్వర్‌రెడ్డి, అంగన్వాడీ విభాగం ఎస్.మణి, సాంస్కృతిక విభాగం రమణయ్య, సోషల్ మీడియా విభాగం శివరామకృష్ణగౌడ్, దివ్యాంగుల విభాగం జి.చిన్న వెంకటేశు, ప్రచారం విభాగం అధ్యక్షుడిగా శివవర్ధన్‌రెడ్డిలను నియమించారు.

ఒంటిమిట్ట మండలం

యూత్ వింగ్ జి.మల్‌రెడ్డి, మహిళా విభాగం డి.శ్రీదేవి, రైతు విభాగం జి.నాగేశ్వర్‌రెడ్డి, బీసీ సెల్ మహబూబ్‌బాషా, ఎస్సీసెల్ నాగయ్య, ఎస్టీ సెల్ రమ్మినాయక్, మైనార్టీ సెల్ ఎస్‌కే మస్తాన్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఎ.సుబ్రమణ్యం, విద్యార్థి విభాగం పీసీ గంగిరెడ్డి, పంచాయతీ రాజ్ విభాగం ఎం.శివనారాయణ, ఆర్టీఐ విభాగం సుబ్బారెడ్డి, వలంటీర్స్ విభాగం ఎ.శేఖర్‌రెడ్డి, చేనేత విభాగం ఎం.నాగమురళి, వాణిజ్య విభాగం పి.మల్లేశ్వరరెడ్డి, వైఎస్సార్‌టీయూసీ ఎస్.రఫీ, అంగన్వాడీ విభాగం, సి.మాధవి, సాంస్కృతిక విభాగం వెంకట సుబ్బయ్య, సోషల్ మీడియా విభాగం నాగార్జునరాజు, దివ్యాంగుల విభాగం ఆర్.వెంకటేశ్, ప్రచారం విభాగం అధ్యక్షుడిగా ఎ.రాజశేఖర్‌లను నియమించారు.

నిరసనలకు అనుమతులు తప్పనిసరి


ముస్లిం ప్రతినిధులతో మాట్లాడుతున్న ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే

రాజంపేట : వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ఆమోదించిన సందర్భంగా ముస్లిం సమాజం తరఫున ఎవరైనా నిరసనలు, ధర్నాలు, ర్యాలీలు చేయాల్సి వస్తే తప్పనిసరిగా అనుమతులు ఉండాలని రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే అన్నారు. శుక్రవారం ఏఎస్పీ కార్యాలయంలో తన చాంబరులో రాజంపేట పట్టణంలోని ముస్లిం మత పెద్దలు, నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది ముస్లింలను రెచ్చగొట్టేలా విధంగా ప్రవర్తిస్తారని, అలాంటి వారి మాటలను నమ్మరాదన్నారు. చట్టానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాజా, ఎస్ఐ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత


భవనాన్ని ప్రారంభిస్తున్న సబ్ డీఎఫ్ఓ సుబ్బరాజు

చిట్వేలి : అడవుల సంరక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని సబ్ డీఎఫ్ఓ సుబ్బరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రేంజ్ కార్యాలయ ప్రాంగణంలో కాంపా నిధులు రూ.7 లక్షలతో నిర్మించిన కార్యాలయం, విశ్రాంత భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుబ్బరాజు మాట్లాడుతూ అడవుల్లోకి అక్రమంగా వెళ్లడం, అటవీ సంపదను స్మగ్లింగ్ చేయడం, జంతువులను వేటాడటం, అడవికి నిప్పు పెట్టడం నేరమన్నారు. ఇలాంటి వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అడవుల్లో పులులు సంచరిస్తున్నాయని, అలాగే పెద్దపులి సంచారం ఉన్నట్లు పరోక్ష సమాచారం ఉందన్నారు. ఈ అడవులు పులులు, ఏనుగుల సంచారానికి అనుకూలంగా ఉందన్నారు. రేంజర్ ధీరజ్ మాట్లాడుతూ అందరూ అడవులపట్ల అవగాహన కలిగి ఉండి అనుమానితుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు అటవీ అధికారులు, సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు. అడవుల్లో పచ్చిక బయళ్ల, నీటికుంటల నిర్మాణం వంటి అభివృద్ధి పనులను ఉన్నతాధికారుల అనుమతితో చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు శ్రీనివాసులు, సావిత్రి, ఎఫ్‌బీఓలు కరిముల్లా, రమేష్, సుబ్బరాయుడు, సుధాకర్, చెంగమ్మ, ఏబీఓలు సుబ్బారెడ్డి, ఈశ్వరయ్య, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ హక్కుల ఉద్యమకారుడు బేడీ


ఆహార పొట్లాలు పంచుతున్న ఉపాధి హామీ అధికారులు, యంగ్ ఇండియా ప్రాజెక్ట్ సిబ్బంది

గాలివీడు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హక్కుల ఉద్యమకారుడు నరేంద్రసింగ్ బేడీ అని ఉపాధిహామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారులు, ఉమ్మడి కడప జిల్లా యంగ్ ఇండియా ప్రాజెక్ట్ సిబ్బంది పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం సభా భావనంలో నరేంద్ర సింగ్ బేడీ స్మారక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రానికి చెందిన బేడీ 55 సంవత్సరాల క్రితం గుట్టూరులో యంగ్ ఇండియా సంస్థను స్థాపించి కరువు, పేదరికానికి నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్రవేశారన్నారు. సుస్థిర, సేంద్రియ వ్యవసాయం, ఉపాధి కల్పన ద్వారా జిల్లాను అభివృద్ధి వైపు నడిపించారన్నారు. అంతేగాక ఉత్తమ పౌర సమాజమే లక్ష్యంగా పనిచేశారని, అసంఘటిత కార్మికులను సంఘటితం చేసి, ఎన్నో పోరాటాలను కొనసాగించారని గుర్తుకు చేశారు. ఆయన కృషితోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రూపకల్పన జరిగిందని కొనియాడారు. అనంతరం ఆయన జ్ఞాపకార్థం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా కార్యకర్తలు, ఉపాధి సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

భావాలను వెలికితీయడానికి కళావిద్య దోహదం


ప్రశంసాపత్రాలు పొందిన విద్యార్థులతో జడ్జి, డైట్ అధ్యాపకులు

రాయచోటి అర్బన్ : విద్యార్థులలో దాగివున్న భావాలను వెలికితీసేందుకు కళావిద్య ఎంతగానో తోడ్పడుతుందని రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి ఇ.ప్రసూన అన్నారు. శుక్రవారం రాయచోటి డైట్ కళాశాలలో ×ఆర్ట్ ఎడ్యుకేషన్ ఎగ్జిబిషన్×కార్యక్రమం నిర్వహింపబడింది. ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా తమ భావాలను వివిధ కళారూపాలలో వ్యక్తీకరించ గలగడం ఎంతో ముఖ్యమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ అజయ్‌కుమార్ బాబు మాట్లాడుతూ కళావిద్య ప్రాముఖ్యతను గురించి వివరించారు. కళావిద్య విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, సృజనాత్మకత, భావ ప్రకటనకు గొప్ప వేదికగా నిలుస్తుందంటూ తెలిపారు. డీఎడ్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు రూపొందించిన అనేక రకాల ఆర్ట్ వర్క్స్, మోడల్స్ ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రదర్శనలు చేసిన తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం విద్యార్థులకు వేర్వేరుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వై.సి.రెడ్డెప్పరెడ్డి, శివభాస్కర్, జాఫర్, శ్రీదేవి, అసదుల్లా, రెడ్డెయ్య, నాగేశ్వరరావుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు సమయం పాటించాలి


మధ్యాహ్నం అయినా తెరుచుకోని పందిళ్లపల్లి సచివాలయం

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని సచివాలయ ఉద్యోగులు సమయం పాటించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సేవలను అందించాలని రాయచోటి నియోజకవర్గ సీపీఐ నాయకులు సిద్దిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పందిళ్లపల్లి సచివాలయం సిబ్బంది మధ్యాహ్నం 12 గంటలైనా సచివాలయం తెరవకపోవడంతో గ్రామం నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు సిబ్బంది లేకపోవడంతో వెనుతిరిగినట్లు తెలిపారు. మండలస్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది పని తీరుపై ఆరా తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సచివాలయ సిబ్బంది పని తీరుపై ఫిర్యాదు చేస్తామన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి


విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతున్న అధికారులు, ఉపాధ్యాయులు

ఓబులవారిపల్లె : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి జి.చక్రధర్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పాలని, అన్ని సౌకర్యాలతోపాటు ఉచితంగా విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు నేడు అత్యున్నత స్థానాలలో ఉన్నారని, కావున తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి వారి పిల్లలను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 రెడ్డయ్య, ఉపాధ్యాయులు సుబ్రమణ్యం, విజయబాబు, శశిధర్, భాస్కర్, సీఆర్‌పీలు హరిప్రసాద్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

రాజంపేట టౌన్ : దేశ భవిష్యత్తు నిర్దేశించబడేది తరగతి గదిలోనే అని ఎంఈఓ-2 సుబ్బరాయుడు తెలిపారు. పట్టణంలోని ఒకటవ వార్డు పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆ పాఠశాల హెచ్‌ఎం నాగజ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ-2 ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్య అభ్యసించాలని ఆకాంక్షించారు. అప్పుడే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా నిరుపేదలని, బాగా చదువుకున్నప్పుడే పేదరికాన్ని జయించగలన్నారు. అందువల్ల ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలని సూచించారు. మండల కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్ గౌస్‌బాషా మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అవసరమైతే తన సొంత డబ్బులతో విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వసతులను కల్పిస్తానని తెలియజేశారు. ఇదిలావుంటే పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం జయలక్ష్మీ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎం జయలక్ష్మీ, పాఠశాల హెచ్‌ఎం నాగజ్యోతి, ఉపాధ్యాయిని భార్గవి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్‌జీ.ఇనాయతుల్లా, ఎస్‌ఎండీ కరీం, పి.మోసిన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ తరగతులు ప్రారంభం

నందలూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏప్రిల్ 1వ తేదీ నుంచే సెకండ్ ఇయర్ విద్యా సంవత్సరం ప్రారంభమైందని ప్రిన్సిపల్ శ్రీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ సంబంధించిన అడ్మిషన్స్ ఏప్రిల్ 7వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని, ప్రస్తుతం క్లాస్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, సీఈసీ ఇంగ్లీషు, తెలుగు మాధ్యమాల్లో బోధన చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కళాశాలలో సైన్స్ విద్యార్థులకు ఎంబైపీసీ క్లాసులతోపాటు నీట్, ఈఏపీసెట్ పైన శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కళాశాల టైమింగ్స్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, గుణాత్మక విద్య అందించడంతోపాటు నాన్ కో-కరికులర్, సాంస్కృతిక, సహ పాఠ్యాంశాలతో విద్యార్థుల సంపూర్ణ మూర్తిత్వానికి మా కళాశాల పనిచేస్తుందని, స్థానికులు ఇక్కడే తమ పిల్లలను చేర్పించి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

కలకడ, గుర్రంకొండలో అద్దె భవనాలకు దరఖాస్తుల ఆహ్వానం

రాయచోటి జగదాంబసెంటర్ : అన్నమయ్య జిల్లాలోని కలకడ, గుర్రంకొండలో ఉన్న ఏపీ గురుకుల బాలికల పాఠశాలల నిర్వహణకు అద్దె భవనాలకు దరఖాస్తులను కోరుతున్నట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ వేర్వేరుగా శుక్రవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రస్తుతం ఉన్న పాఠశాలల్లో వసతులు సరిగ్గా లేని కారణంగా ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి ఆదేశాల మేరకు 480 మంది విద్యార్థులకు సరిపడేలా ఉన్న భవనాలను వెతికి అక్కడికి మార్చుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించడం జరిగిందన్నారు. ఆ ప్రాంత పరిసరాలలో విద్యార్థినులకు సరిపడే విధంగా 10 తరగతి గదులు, 10 వసతి గదులు, 15 స్నానపు గదులు, 15 టాయిలెట్లు, ఒక వంట గది, నీటి సౌకర్యం ఉన్న 15,000 - 20,000 చదరపు అడుగుల వైశాల్యం కలిగిన భవనం అద్దెకు కావాలన్నారు. ఆసక్తి ఉన్న వారు 87126 25054(గుర్రంకొండ), 87126 25055(కలకడ)లను సంప్రదించాలని వారు సూచించారు.

లయన్స్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి

రాయచోటి అర్బన్ : సమాజానికి లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్ అన్నారు. ప్రభుత్వాసుపత్రి అవసరాల కోసం పట్టణానికి చెందిన శ్రీ కృష్ణ హాస్పిటల్ ఎండీ ఉషారాణి ఆర్థిక సహాయంతో కొనుగోలు చేసిన 30 దుప్పట్లను లయన్స్ క్లబ్ సభ్యులు శుక్రవారం డాక్టర్ సుకుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో దాత ఉషారాణి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శివారెడ్డి, కార్యదర్శి షేక్ ఇందాద్, జియంటి కో-ఆర్డినేటర్ పి.యస్.హరినాథరెడ్డి, జోన్ ఛైర్మన్ మహమ్మద్, డిస్ట్రిక్ట్ ఛైర్మన్ హరీష్‌చంద్ర, డాక్టర్ మహేశ్వరరాజు, హెడ్ నర్స్ పద్మావతితో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి పనుల తనిఖీ


కూలీలకు సూచనలు చేస్తున్న ఏపీఓ పెంచలయ్య

రామాపురం : మండలంలోని చిట్లూరు గ్రామ పంచాయతీ చెరువుముందరపల్లె సమీపంలోని పెద్దచెరువులో చేపట్టిన ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏపీఓ పెంచలయ్య తనిఖీ చేశారు. మాట్లాడుతూ చిట్లూరు గ్రామంలో 250 మందికి పైగా ఉపాధి హామీ పనులు చేస్తున్నారని, ఉపాధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, మండలంలో 1000 మందికి పైగా 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో గడ్డి పెంపకం, పశువుల నీటి తొట్లు చేపడుతున్నట్లు తెలియజేశారు. ఎవరైనా అవసరమైన రైతులు ఉంటే గడ్డికి దరఖాస్తు చేసుకోవాలని, గ్రామాల్లోని కూలీలు వలసలు వెళ్లకుండా ఉండేందుకు ఉపాధికి కావాల్సిన కూలీలకు పనులు కల్పించాలన్నారు.

అప్రకటిత కోతలు.. తప్పని వెతలు

- చీకటిమయంగా మారిన వీధులు
- చర్యలు చేపడుతున్నామన్న అధికారులు


బస్టాండ్ నుంచి నేతాజీ సర్కిల్ మార్గంలో విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో చీకటిగా మారిన దృశ్యం

రాయచోటి : జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో అప్రకటిత విద్యుత్ కోతలు పెరిగిపోయాయి. విద్యుత్ లైన్‌లలో సాంకేతిక లోపం శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు సరఫరాలో అంతరాయం అధికంగా కనిపించింది. పట్టణ పరిధిలో నెలకొన్న సాంకేతిక సమస్యలు గుర్తించకపోవడంతోనే ఈ సమస్యకు ప్రధాన కారణమని ట్రాన్స్‌కో సిబ్బంది చెబుతున్నారు. కిందకు వేలాడే తీగలు, వాటిని చుట్టేసిన చెట్టు కొమ్మలతో సమస్య ఎదరవుతుంది. ఇంకోవైపు పక్షులకు పోటాపోటీగా ఒకదానిపై మరొకటి తీగలపై పడటం, కోతులు తీగలపై వేలాడుతూ విన్యాసాలు చేస్తుండడం సరఫరాకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు సరఫరాలో అంతరాయం నెలకొనడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనేకమార్లు ట్రాన్స్‌కో సిబ్బంది ట్రిప్పు అయినా ఫీజులను తిరిగి ఏర్పాటు చేసిన జంపర్లు ట్రిప్ కారణంగా సరఫరాలో ఎక్కువగా నిలిచిపోతూ వస్తోంది. సమస్య ఎక్కడ ఉందో పసిగట్టడానికే ఆ శాఖ అధికారులకు తలమీద ప్రాణం తోకలోకి వచ్చినట్లైంది. విద్యుత్ ఉపకేంద్రం నుంచి అన్ని లైన్లు తనిఖీ చేస్తుకుంటూ వచ్చి సమస్య ఎక్కడుందో కనిపెట్టి సరఫరా పునరుద్ధరించే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. పగటి వేళలో నెలకొన్న కోతలతో ప్రజలు ఉక్కపోతకు గురికాగా రాత్రి వేళల్లో సంభవించిన కోతల కారణంగా పట్టణమంతా చీకటిమయంగా మారిపోయింది. వీటికి తోడు అడపాదడపాగా సాయంత్రం వర్షపు జల్లులు కురుస్తుండటం వాహనదారులకు, పాదచారులకు ప్రాణ సంఘటనగా మారింది. జిల్లా కేంద్రంలో లోఓల్టేజీ సమస్య కూడా వెంటాడుతుంది. పట్టణంలోని అనేక ప్రాంతాలలో అధికలోడు కారణంగా తరచూ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.

సమస్యను గుర్తించే పనిలో ఉన్నాం

పట్టణంలో నెలకొన్న సాంకేతిక సమస్యల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ఉదయం నుంచి సాంకేతిక సమస్యలను గుర్తించే పనులో అధికారులు, సిబ్బంది ఉన్నారు. చిన్నచిన్న సాంకేతిక సమస్యలను గుర్తించడంలో ఆలస్యం అవుతోంది. త్వరగానే ఆ సమస్యను గుర్తించి సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తాం.

– చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఈ, విద్యుత్ శాఖ

శ్రీరామ నవమికి ముస్తాబైన ఆలయాలు


విద్యుద్దీపాల వెలుగుల్లో గాలివీడులోని శ్రీ కోదండ రామాలయం

గాలివీడు : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వాడవాడలా వేడుకలకు రామాలయాలు ముస్తాబవుతున్నాయి. మండల కేంద్రంలోని గేటు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న శ్రీ కోదండ రామాలయం ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద చలువ పందిళ్లు, తాగునీటి వసతి, అన్నప్రసాదాల వితరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి, దర్శనానికి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వేదపండితులచే నిర్వహించబడే సీతారాముల కల్యాణానికి భక్తులు తరలివస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. బెల్లం, మిరియాలు కలిపి తయారు చేసే పానకం చాలా మందికి ప్రీతిపాత్రమైనందున పానకం, వడపప్పు భక్తులకు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.